క్లుప్తంగా

నేడు గుంటసీమలో గడప గడపకు

దుంబ్రిగుడ: మండలంలోని గుంటసీమ పంచాయతీలో బుధవారం అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు తెలిపారు. కార్యక్రమానికి ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

13, 14న ఎం.భీమవరంలో..

కొయ్యూరు: ఎం.భీమవరం పంచాయతీలో ఈనెల 13,14న గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ బడుగు రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు, జెడ్పీటీసీ వారా నూకరాజు మంగళవారం తెలిపారు. పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని తెలిపారు.అందరూ తరలిరావాలని వారు కోరారు. దీంతో పాటు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని కూడా నిర్వహిస్తారని తెలిపారు.

20న మండల సమావేశం

హుకుంపేట: స్థానిక ఎంపీడీవో కార్యలయం సమావేశపు మందిరంలో ఈ నెల 20న ఎంపీపీ కూడా రాజుబాబు అధ్యక్షతన మండల సర్వ సభ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరావు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారుల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశం ఉదయం 10.30కు ప్రారంభం కానున్నట్టు పేర్కొన్నారు. అధికారులు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ గోపాల్

చింతపల్లి: మండలంలోని పెదబరడలో మంగళవారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ సమిడి గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డ నిర్మాణానికి అరుకు ఎంపీ గొడ్డేటి మాధవి ద్వారా మంజూరైన రూ.4లక్షల నిధులతో 100 మీటర్ల సీసీ రోడ్డు పనులు చేపట్టామన్నారు. రోడ్డు నిర్మాణంతో గ్రామస్తుల ఏళ్ల తరబడి సమస్య పరిష్కారమవుతుందన్నారు. మాజీ సర్పంచ్ బోయిన సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టాల పంపిణీ



పట్టాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

అరకులోయ రూరల్: లోతేరు పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ కళావతి, ఎంపీటీసీ సభ్యురాలు రాములమ్మల ఆధ్వర్యంలో 89 మంది లబ్ధిదారులకు రీసర్వే పట్టాలను మంగళవారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు పథకం ద్వారా భూములను రీ సర్వే చేసి అర్హులైన పట్టాదారు రైతులకు అందజేస్తోందన్నారు, జగనన్న ప్రభుత్వంతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. లబ్ధిదారులు సీఎంకు కృతజ్ఞలు తెలిపారు. వీఆర్వో నగేష్, నాయకులు శ్రీరాం, నొబో తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు రేషన్



పౌష్టికాహార కిట్లను అందిస్తున్న ప్రజాప్రతినిధులు

రాజవొమ్మంగి: రక్తహీనతతో బాధపడుతున్న కిశోర బాలికలకు మండలంలోని దూసరపాము అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం టేక్ హోం రేషన్ పంపిణీ జరిగింది. 11 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల 20 మంది విదార్థినిలకు సర్పంచ్ చీడి శివ తదితర ప్రజాప్రతినిధులు ఒక్కొక్కరికి కిలో కంది పప్పు, కిలో వంట నూనె, బియ్యం, గుడ్లు అందజేశారు. నాయకులు ముసలయ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష..పేదలకు రక్ష



దేవాపురంలో స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు



నుర్మతిలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి



హుకుంపేటలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం తదితరులు



బడదనాంపల్లిలో వైద్య సేవలను పర్యవేక్షిస్తున్న ప్రజాప్రతినిధులు



పోచవరంలో జగనన్న వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సునీల్ కుమార్

పాడేరు రూరల్ : ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు చేపడుతున్నారని, ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి గ్రామాల్లోనే ఉన్నతమైన వైద్య సేవలు అందుతోందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు అన్నారు. మండలంలోని మారుమూల దేవాపురం పంచాయతీ కేంద్రంలోని మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు హాజరయ్యారు. పంచాయతీ పరిధిలోని 17 గ్రామాల నుండి అధిక సంఖ్యలో గిరిజనులు హాజరై వైద్య చికిత్సలు పొందారు. వైద్య చికిత్సలు పొందిన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేసిందన్నారు. గ్రామాలకు వచ్చి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు కల్పించడం చారిత్రాత్మకమన్నారు. వైద్య శిబిరాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఐసీడీఎస్ ఏర్పాటు చేసి పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. సర్పంచ్‌లు కె.పరమేశ్వరి, భీమలమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఎర్రయమ్మ, మీనా, పార్టీ ఎస్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జి కె.విశ్వ, నాయకులు గంగరాజు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: నుర్మతిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా తీసుకొని జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను ఆమె సందర్శించారు. శిబిరంలో 475మంది రోగులకు ఆమెతో పాటు డాక్టర్లు టి.శశికాంత్, విఘ్నేష్, రోజమెరీ వైద్య పరీక్షలు చేశారు. తహసీల్దార్ అప్పలస్వామి, సర్పంచ్‌లు కె.రాంబాబు, సూరిబాబు, వైస్ సర్పంచ్ వరలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.మత్స్యకొండం నాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు పి.రామకృష్ణ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగూరుబాబు,నాయకులు పండుదొర, చంద్రపతి,మత్స్యకొండబాబు, మత్స్యరాజు, సొంబాబు,మణుగూరి బాలన్న తదితరలు పాల్గొన్నారు. వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి పేర్నినాయుడు, హెల్త్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: గసభలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 341 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్యులు కరుణ, రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ జానకమ్మ, ఎంపీడీసీ జిమ్మా, కన్వీనర్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: తీగలవలసలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 570 మందికి వైద్య పరీక్షలు చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, వైద్యాధికారి డాక్టర్ అనూష, ఎంపీడీవో వెంకటరావు, వైద్యాధికారులు డాక్టర్లు రవికుమార్, ప్రవీణ్‌కుమార్, ఈవోపీఈఆర్డీ అశోక్, సర్పంచ్ పి.బేసు, ఎంపీటీసీ కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: కివర్ల పంచాయతీలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో వైద్యాధికారి రూప్‌చంద్ వైద్య పరీక్షలు చేశారు. వైస్ ఎంపీపీ ఉర్మ శకుంతల శిబిరాన్ని పరిశీలించారు. నాయకులు నాగేశ్వరరావు,



కివర్లలోని శిబిరంలో గ్రామస్తులు



వైద్య శిబిరానికి వచ్చిన గ్రామస్తులు

కార్యదర్శి ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: చీడిపాలెంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరాన్ని ఎంపీపీ బడుగు రమేష్, ప్రారంభించారు. ఎంపీడీవో సీతయ్య, ఎంఈవో రాంబాబు, డాక్టర్లు మనోజ్ఞ, భాగ్యలక్ష్మి, సుచరిత, విజయకుమారి, సర్పంచ్‌లు సోమన్నదొర, జె.రాజకుమారి, కె.రాజుబాబు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, నేతలు రమేష్, అబ్బాయిదొర, రాజుబాబు, కాశీరాజు పాల్గొన్నారు.

అడ్డతీగల: రాయపల్లిలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 403 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, జెడ్పీటీసీ ఎం.వీర్రాజు, వైద్యులు పి.సత్యనారాయణరాజు, షమా, నాగప్రత్యూష, సాయిరాం , ఎంపీడీవో రంగారావు, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ, సర్పంచ్ సీహెచ్.విశ్వనాథం, ఎంపీటీసీ సభ్యుడు ఎం.సత్యనారాయణదొర పాల్గొన్నారు.

గంగవరం: నెల్లిపూడిలో నిర్వహించిన జేఏఎస్ వైద్య శిబిరంలో 280 మందికి వైద్యాధికారి సాయిరతన్ వైద్య పరీక్షలు చేశారు. ద్యులు హర్ష, జాన్సీ, నిహిత, ఏసుపాదం, సర్పంచ్ పి.రమణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కనకలక్ష్మి, కో-ఆప్షన్ సభ్యుడు కె.ఎస్.ప్రభాకర్, సచివాలయాల కన్వీనర్ మాగంటి శ్రీను, మండల పరిషత్ ఏవో సిద్ధేశ్వరరావు పాల్గొన్నారు.

ఎటపాక: విస్సాపురంలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 700 మందికి వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ పి.జ్యోతి, వైద్యులు గౌతమి, దేవినాగు, లక్ష్మీప్రశాంతి, విష్ణుప్రియ, హెచ్‌వి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తతదితరులున్నారు.

రాజవొమ్మంగి: బడదనాంపల్లిలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 333 మందికి వైద్య పరీక్షలు చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సొసైటీ చైర్‌పర్సన్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్‌లు లక్ష్మిదుర్గ, మురళీకృష్ణ, ఎంపీటీసీ లోవలక్ష్మి, జిల్లా పార్టీ కార్యదర్శి వెంకటేష్ రాజు,ఎంపీడీఓ యాదగిరీశ్వరావు, సీడీపీవో దేవమణి, 104 వాహనం డీఈఓ శ్రీనివాస్, సీహెచ్‌ఓ సంపత్‌కుమార్, విశాఖకు చెందిన ప్రముఖ వైద్యులు ఎస్.తేజశ్వని, వైద్యాధికారులు యామినిప్రియ, సుష్మా తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: పోచవరం కాలనీలో నిర్వహించిన జేఏఎస్ శిబిరంలో 300 మందికి వైద్యపరీక్షలు చేశారు. ఎంపీటీసీ గారపాటి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు ఎస్.నాగేశ్వరరావు, ఎస్.సాయి రమణ,ఎంపీడీఓ ప్రేమ్‌సాగర్, ఉపసర్పంచ్‌లు సీహెచ్.వెంకన్న, వి.సునీల్, డాక్టర్లు రమణారావు, రాజీవ్, బాలు, శ్రీనివాసమూర్తి, విజ్ఞ, సిబ్బంది శ్రీనివాస్, వాణి తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ కారం బుచ్చమ్మ,ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి , తహసీల్దార్ ఎస్.శ్రీధర్, ఏఓ రత్నకుమారి, పంచాయతీ కార్యదర్శి తాతారావు, మండల కన్వీనర్ సత్తిబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిషన్ సభ్యుడే చిక్కాల బాలు, సచివాలయ కన్వీనర్లు మాడి ముత్యాలరావు, సోడె రాజబాబు ,ఆసు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



రామవరంలోని జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరంలో ఐసీడీఎస్ స్టాల్‌ను సందర్శిస్తున్న నాయకులు



నెల్లిపూడి వైద్య శిబిరంలో సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది



రాయపల్లిలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ మద్దాల వీర్రాజు



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న అధికారులు, నేతలు



గసభలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

చట్టాలపై అవగాహన అవసరం

పెదబయలు: స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు పొంగి శివప్రసాద్ తదితరులు విద్యార్థులకు వినియోగదారుల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వినియోగదారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు వినియోగదారుల చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. వినియోగదారులు కొను గోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు పొందాలన్నారు. కొనుగోలు చేసిన వస్తువుల్లో నాణ్యత ప్రమాణాలు పరిశీలించాలని సూచించారు. హెచ్‌ఎం సీహెచ్.నారాయణ, ఉపాధ్యాయులు సదానందరావు, అప్పారావు, సంఘ నాయకులు సతీష్‌కుమార్, కొండబాబు,పూలన్న, గోవర్ధన్ పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సంఘు అధ్యక్షుడు శివప్రసాద్

బాధిత కుటుంబానికి సాయం



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న తోడు ట్రస్ట్ సభ్యులు

కొయ్యూరు: పక్షవాత బాధిత కుటుంబానికి దితోడు లోకుల గాంధీ ట్రస్టు అండగా నిలిచింది.శరభన్నపాలెం పంచాయతీ నిమ్మగెడ్డకు చెందిన సుంకరి ఈశ్వరరావు పక్షవాతం(పెరాలసిస్)తో బాధపడుతున్నాడు. పేదరికంతో ఉన్న ఆ కుటుంబం కష్టాల్లో ఉన్నట్టు సమాచారం తెలుసుకున్న స్వచ్ఛంద సంస్థ సాయం చేసేందుకు ముందుకొచ్చింది. ఇందులో భాగంగా ట్రస్టు వైస్ చైర్మన్, అధినేత చందక గౌరినాయుడు, గౌరవ అధ్యక్షుడే లోకుల చంద్రకిరణ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి మంగళవారం నెలకు సరిపడ నిత్యావసర సరకులను, బియ్యాన్ని అందజేసింది. ఆ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని ట్రస్టు ప్రతినిధులు రాజు, అర్జున్‌రెడ్డి, నాని చెప్పారు.

వంట సామగ్రి పంపిణీ

గంగవరం : ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల్లో అమలు జరుగుతన్న జగనన్న గోరు ముద్ద పథకం (మధ్యాహ్నభోజన) ఎండీఎం వంట సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందని ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు తెలిపారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలో ఎండిఎం అమలు చేస్తున్న 56పాఠశాలలకు ఎండీఎం వంట సామాగ్రి కిట్లును ఆయన పంపిణీ చేశారు. కిట్‌లో అన్న వడ్డించే స్టీల్ హస్తాలు, రెండు స్టీల్ డబరా, బేసెన్ వంటి సామాగ్రి ఉన్నాయి. మండల విద్యాశాఖాధికారి-1 టి.మల్లేశ్వరరావు, సీఆర్పీలు సురేష్, శివ , మంగిరెడ్డి పలు పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.



మధ్యాహ్న భోజన వంట సామగ్రి పంపిణీ చేస్తున్న అధికారులు

కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

కూనవరం: జగ్గవరం కాలనీ(కోతులగుట్ట)లో కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్టకు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొమరం భీమ్ జయంతిని ఈనెల 22న నిర్వహించనున్నామని, ఇందులో భాగంగా విగ్రహం ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ గుజ్జా విజయ, వైస్ ఎంపీపీ పెంటయ్య, సర్పంచ్ బొగ్గా వెంకమ్మ, మాజీ ఎంపీపీ అప్పారావు, నాయకులు కన్నారావు, జోగయ్య, అనిల్, రవి, ముత్తయ్య, రవితేజ పాల్గొన్నారు.



భూమిపూజ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

కార్మికుల సమస్యలపై వినతి

అనంతగిరి: జిల్లాలోని పర్యాటకశాఖలో పనిచేస్తున్న కార్మికులు సమస్యలను పరిష్కరించాలని, మంగళవారం విశాఖపట్నంలోని డీవీఎం హరితరెడ్డిని కలిసి కార్మికులు వినతిపత్రం అందజేశారు. కార్మికులకు పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు హెచ్‌ఆర్ పాలసీని అమలుచేయాలని, డైలీవేజ్ కార్మికులకు ఆపాస్కలో కలపాలని, బ్యాగ్‌లాగ్ పోస్టులను గిరిజనులతో భర్తీచేయాలని వినతిలో పేర్కొన్నారు. గంగరాజు, బాబురావు, నరసింహ, అంజలిరావు తదితరులు పాల్గొన్నారు.

లొద్దిపాలెంలో పశు వైద్యశిబిరం



రైతులకు అవగాహన కల్పిస్తున్న పశుసంవర్ధకశాఖ సిబ్బంది

గంగవరం: లొద్దిపాలెం గ్రామంలో 'మన ఊరు -మన పశుసంపద'లో భాగంగా మొల్లేరు పశువైద్యశాల ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లిపూడి జూనియర్ వెటర్నరీ అధికారి పి.అప్పన్న బాబు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ బి .అనంతలక్ష్మి రైతులకు పశు వ్యాధులపై అవగాహన కల్పించారు.

ఉపాధ్యాయులను నియమించాలి

ఎటపాక: ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం నిరసన తెలిపారు. కూనవరం ప్రధాన రహదారిపై బైఠాయించి కొద్ది సమయం నినాదాలు చేశారు.అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు సరిపడ లేక పాఠ్యాంశాలు సకాలంలో పూర్తికావడంలేదని, అధికారులు వెంటనే స్పందించి ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.

శివారు గ్రామాలకు రహదారులు

పాడేరు రూరల్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయంలో దశాబ్దాలుగా పరిష్కారం కానీ రోడ్డు సమస్యలు పరిష్కారమవుతున్నాయని దీంతో రోడ్డు, రవాణ కష్టాలు తీరుతున్నాయని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు అన్నారు. మండలంలోని ఐనాడ పంచాయతీ నేరోడ్లు గ్రామానికి నూతనంగా నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులను ఆయన మంగళవారం ప్రారంభించారు. గిరిజన గ్రామాల్లో డోలి మోతలు ఉండకూడదనే లక్ష్యంతో పకడ్బందీగా రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు సౌకర్యాలు మెరుగుపడుతుండడంతో గిరిజన గ్రామాలకు డోలిమోత తప్పుతుందన్నారు. పార్టీ ఎస్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జి కె.విశ్వ, నాయకులు గంగరాజు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పనులకు శంకుస్థాపన చేస్తున్న ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్య

గంగవరం: జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. పిల్లల విద్యా ప్రగతి అంశాలను చర్చించారు. 'టాపర్ విత్ సెల్ఫీ' కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో ఉత్తమ విద్యార్థులతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సెల్ఫీలు దిగారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్య అందుతోందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పలువురు కోరారు.



ఉమ్మెత్తలో టాపర్లతో తల్లిదండ్రులు

పంట కాలువ పనులు ప్రారంభం

జి.మాడుగుల: సిగర్ప పంచాయతీ కేంద్రంలో మంగళవారం ఉపాధి హామీ పథకం కింద పంట కాలువ నిర్మాణ పనులను సచివాలయ కన్వనర్ వి.సూర్యప్రకాష్‌నాయుడు ప్రారంభించారు. ఈ కాలువ నిర్మాణంతో పంట పొలాలుకు సాగు నీరు సమస్య తీరుతుంది. కార్యక్రమంలో గృహ సారథులు వి మత్స్యకొండంనాయుడు, పార్వతమ్మ, సీనియర్ మేట్ పద్మావతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సింగర్భలో పంట కాలువ పనులను ప్రారంభిస్తున్న సచివాలయ కన్వీనర్ సూర్యప్రకాష్‌నాయుడు

ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం

జి.మాడుగుల: మండలంలో సింగర్భ పంచాయతీ కర్నకలంక గ్రామంలో టీటీడీ అధ్వర్యంలో నిర్మించనున్న ఆలయానికి మంగళవారం భూమి చదును పనులు చేపట్టారు. గ్రామంలో ఆలయ నిర్మాణానికి టీటీడీ రూ.10లక్షలు మంజూరు చేసినట్టు స్థానికులు తెలిపారు. పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు.

కశింకోటలో హనుమాన్ శౌర రథయాత్ర

కశింకోట: విశ్వ హిందూ పరిషత్, భజరంగదళ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపట్టిన హనుమాన్ శౌర యాత్ర రథం మంగళవారం కశింకోటకు చేరింది. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో హనుమాన్ విగ్రహంతో ఉన్న రథాన్ని భక్తులు మోటారు సైకిల్ ర్యాలీగా ఊరేగించారు.

ప్రజలు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. కస్పావీధి రామాలయం వద్ద రథం నిలిపి కొంతసేపు విడిది చేశారు. అనంతరం వెదురుపర్తి మీదుగా అచ్యుతాపురం మండలం పెదపాడు వైపు రథం వెళ్లింది. భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, విశ్వ హిందూ పరిషత్ నాయకులు శిష్టి అప్పారావు, పీఏ రాజు, మాజీ ఉప సర్పంచ్ నడిపల్లి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

సతకంపట్టు కనకదుర్గ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

అనకాపల్లిటౌన్: దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలను ఈ నెల 15 నుంచి 24 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు సతకంపట్టు కనకదుర్గ అమ్మవారి ఉత్సవ కమిటీ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు తెలిపారు. స్థానిక గవరపాలెం కనకదుర్గమ్మవారి ఆలయ సమీపంలో మంగళవారం నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ అధ్యక్షతన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ ప్రముఖుల ప్రోత్సాహం, వివిధ ప్రభుత్వశాఖల సహకారంతో అమ్మవారి ఉత్సవానికి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు వినాయక పూజ, కలశ ప్రతిష్టాపనతో అమ్మవారి ఉత్సవాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అమ్మవారి ఉత్సవ పోస్టర్‌ను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.

- 15న మధ్యాహ్నం మాలధారణ భవానీలకు భిక్ష, సాయంత్రం అమ్మవారి గుడి నుంచి రథయాత్ర, రాత్రి 8 గంటలకు తాడేపల్లి గూడెం అరవింద ఆర్ట్స్ వారిచే జరుగుతున్న కథ నాటిక ప్రదర్శిస్తారు. 16న హైదరాబాద్ మిత్ర క్రియేషన్స్ వారిచే కన్నీటి కథ, భీమవరం ఓంప్రద క్రియేషన్స్ వారిచే బావా ఎప్పుడు వచ్చితీవు నాటికలు ప్రదర్శించనున్నారు. 17న హైదరాబాద్ సాయి సంతోషి నాట్య మండలి వారిచే ఘంటసాల, విజయవాడ మైత్రి కళానిలయం వారిచే ఇతిహాసం నాటికలు. 18న గుంటూరు జిల్లా చిలకలూరిపేట సాయి ఆర్ట్స్ వారిచే గమ్యస్థానాల వైపు, నిడుబ్రోలు వారిచే త్రిజుడు నాటికలు.